# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV


మెదక్ | బుధవారం 23, సెప్టెంబర్ 2026 | పేజీలు: 4 | వెల: రూ.1




క్యాన్సర్ మందుల పేరుతో
## దోపిడీ చేస్తారా?

- మెడికల్ మాఫియాపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- రూ.2,700 మందుపై రూ.27 వేల ఎంఆర్‌పీ ఎలా?
- రోగులపై పట్టపగలే దోపిడీ జరుగుతోందన్న ధర్మాసనం
- ధరల నియంత్రణపై కఠిన చర్యలు అవసరమని వ్యాఖ్య
- క్యాన్సర్ చికిత్స కోసం ఇళ్లు, నగలు అమ్ముకుంటున్నారని ఆవేదన

2



వందేమాతరం పూర్తిగా పాడలేదని
## చర్యలు తీసుకోవద్దు

- పాడటం.. పాడకపోవడం వ్యక్తిగత నిర్ణయం
- సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- ఆరు చరణాల మార్గదర్శకాలపై కేంద్రానికి నోటీసులు
- టి.ఎం.కృష్ణ పిటిషన్‌పై విచారణ
- వందేమాతరం చట్ట సవరణను సవాల్ చేసిన సంగీత విద్వాంసుడు

2




2

## కూలీల శ్రమకు విలువేది?

- ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం ప్రశ్న
- తక్కువ వేతనాలతో కార్మికుల దుర్భర పరిస్థితి
- శారీరక శ్రమ చేసే వారికి ప్రశాంతమైన నిద్ర అవసరం
- పాశ్చాత్య దేశాల్లో శారీరక శ్రమకు తగిన గౌరవం, వేతనం
- కార్మికుల విషయంలో సమాజం మరింత శ్రద్ధ చూపాలి-
- కూలీపై దాడి కేసులో నిందితుడి శిక్ష తగ్గింపు
- ఐదేళ్ల జైలు శిక్షను మూడేళ్లకు కుదించిన హైకోర్టు
- 2002లో చాందినీ చౌక్‌లో ఘటన
- పాత కక్షలు లేవని గుర్తించిన న్యాయస్థానం



## రేవంత్‌కు ఒక న్యాయం.. మహేష్ గౌడ్‌కు ఇంకో న్యాయమా?

- రేవూరిని మళ్ళీ గెలిపించమని పరకాల టూర్‌లో సీఎం పిలుపు..
- ముందే ఎలా ప్రకటిస్తారంటూ పార్టీలోని సీఎం వ్యతిరేకవర్గం రచ్చ..
- ముందస్తుగా ఎవరు ప్రకటించినా చెల్లదన్న పీసీసీ చీఫ్..
- ఇటీవల తన మనసులో మాట బయటపెట్టిన మహేష్‌గౌడ్..
- ఈసారి నిజామాబాద్ జిల్లా నుంచి పోటీ చేస్తానని ప్రకటన..
- తాను అభ్యర్థినని ముందే ఎలా ప్రకటిస్తారన్న ప్రశ్న తెర మీదికి..

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఓ ఆసక్తికరమైన చర్చ హాట్ హాట్‌గా నడుస్తోంది. ఆయన అంటే తప్పు, ఈయన అంటే ఒప్పా అంటూ... రకరకాల విశ్లేషణలు కూడా చేసేస్తున్నారు పార్టీ లీడర్స్. ఇంతకీ... మేటర్ ఏంటంటే...ఆ మధ్య సీఎం రేవంత్ రెడ్డి పరకాల నియోజకవర్గ పర్యటనకు వెళ్ళారు. కాంగ్రెస్ పార్టీకే చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని మళ్ళీ గెలిపించాలంటూ పిలుపునిచ్చారు. ఆ పిలుపులో ఆయన ఉద్దేశ్యం ఏదైనాగానీ......దాని చుట్టూ పార్టీలో పెద్ద పంచాయితేనే నడిచింది. సహజమైన కాంగ్రెస్ కల్చర్‌కు భిన్నంగా ఈసారి కూడా ప్రకాష్‌రెడ్డే అభ్యర్థి అన్నట్లు సీఎం ఎలా ప్రకటిస్తారు, ఎలా పిలుపునిస్తారంటూ పెద్ద రచ్చే చేశారు. ఆ కథ రకరకాల మలుపులు తిరిగి ఏకంగా ఒక మంత్రిని బర్తరఫ్ చేసేదాకా వెళ్లింది. నిజమే కదా... సీఎం రేవంత్ ఇంత ముందుగా అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారంటూ... కాంగ్రెస్ నేతలు కొందరు ప్రశ్నించారు కూడా. చివరికి PCC అధ్యక్షుడు మహేష్ గౌడ్ కూడా ఆ ప్రశ్నలకు మద్దతు పలికేలా స్టేట్మెంట్ ఇవ్వడమే కాదు... ఎవరు ముందస్తుగా అభ్యర్థుల్ని మిగతా 2 లో..

# రైతులంటే ఎందుకింత నిర్లక్ష్యం?..

- యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి 400 మెగావాట్లకే పరిమితం
- మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపణ
- విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- 4 వేల మెగావాట్ల సామర్థ్యానికి 400 మెగావాట్లే ఉత్పత్తి
- యాదాద్రిలో నాణ్యత లేని బొగ్గు వాడుతున్నారని ఆరోపణ
- కొత్తగూడెంలో 800 మెగావాట్ల ఉత్పత్తి నిలిచిందని వెల్లడి
- భద్రాద్రిలో 540 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఆగిందని వ్యాఖ్య
- 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఎక్కడని ప్రశ్న
- రైతులకు 78 గంటల విద్యుత్ కూడా అందడం లేదని ఆరోపణ

### విద్యుత్ ఉత్పత్తిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణలో విద్యుత్ వ్యవస్థ నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్ 4 వేల మెగావాట్ల పూర్తి సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉండగా ప్రస్తుతం 400 మెగావాట్లకే పరిమితమైందని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మిగతా 2 లో..

# చిన్నారుల మృతికి బాధ్యత ప్రభుత్వానిదే

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రిమ్స్‌లో అగ్ని ప్రమాదంలో ముగ్గురు చిన్నారులు మృతి
- కరెంట్ షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదం: కేటీఆర్
- మరో 23 మంది చిన్నారులకు గాయాలు
- గాయపడిన పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్
- రిమ్స్‌లో నిర్వహణ లోపాలే ప్రమాదానికి కారణమని ఆరోపణ
- ప్రభుత్వ వైద్య రంగంపై పర్యవేక్షణ కొరవడిందని విమర్శ
- పిల్లల వార్డులు, ఐసీయూలను నిపుణులతో తనిఖీ చేయాలని సూచన
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రతా చర్యలు చేపట్టాలన్న కేటీఆర్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో కరెంట్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఘటనలో మరో 23 మంది చిన్నారులు గాయపడిన నేపథ్యంలో వారికి వెంటనే మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య రంగంపై చూపుతున్న నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదం జరిగిందని కేటీఆర్ ఆరోపించారు. పసిపిల్లల వార్డులో ప్రభుత్వ పర్యవేక్షణ లోపించిందని, కనీస నిర్వహణ చర్యలు లేకపోవడంతోనే ప్రమాదం చోటుచేసుకుందని విమర్శించారు. రిమ్స్ ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితులపై బీఆర్ఎస్ జిల్లా నేతలు గతంలో పలుమార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించినప్పటికీ స్పందించలేదని కేటీఆర్ అన్నారు. పిల్లల వార్డుల్లో అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆదిలాబాద్ రిమ్స్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పిల్లల వార్డులు, ఐసీయూలను మిగతా 2లో..



# తెలంగాణను ముంచింది బీఆర్ఎస్సే

- మంత్రుల జూపల్లి, వాకిటి విమర్శలు
- రైతులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ
- కర్ణాటకతో నీటి కోసం చర్చలు
- ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశామని వెల్లడి
- రైతుల అవసరాల కోసం నీళ్లు తీసుకొస్తామని ప్రకటన
- జూరాల వద్ద బీఆర్ఎస్ నేతల తీరుపై వాకిటి శ్రీహరి ఆగ్రహం
- అవకాశాన్ని రాజకీయంగా వాడుకుంటున్నారని జూపల్లి కృష్ణారావు విమర్శ
- రైతులను భయభ్రాంతులకు గురిచేయొద్దని మంత్రుల సూచన

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

జూరాల ప్రాజెక్టు వద్ద బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనపై మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు తీవ్రంగా స్పందించారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ, నీటి సమస్యను రాజకీయంగా ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. రైతుల అవసరాలను



# హైదరాబాద్ ను ముంచెత్తిన వాన

- భారీగా ట్రాఫిక్ జామ్‌లు
- వాయుగుండం ప్రభావంతో నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం
- రోడ్లపైకి చేరిన వరద నీరు
- షేక్‌పేట ఫ్లైఓవర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్
- రాష్ట్రంలో నేడు కూడా భారీ వర్షా లకు అవకాశం
- ఎనిమిది జిల్లాలకు అతి భారీ వర్ష సూచన
- 20 జిల్లాలకు భారీ వర్షం హెచ్చరిక
- ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- హైదరాబాద్‌లో అధికారులను అప్రమత్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. కూకట్‌పల్లి, ఆల్వాల్, బాలానగర్, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కాప్రా, బోయిన్‌పల్లి, దుండిగల్, గాంధీనగర్, రామ్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, అంబర్‌పేట, ఎస్ఆర్‌నగర్, బోరబండ, కోఠి, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై మిగతా 2 లో..

# ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతే లక్ష్యం

- అణచివేతను అధిగమించేందుకు కలిసి పనిచేద్దాం
- విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధితోనే సామాజిక మార్పు
- అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశం
- 73 గ్రామాల్లో ఎక్కువ కేసులు నమోదవుతున్నట్లు అధికారుల వెల్లడి
- బాధితులకు పరిహారం, సహాయ పునరావాసం సకాలంలో అందించాలి
- నష్టపరిహారాన్ని గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని ఆదేశం
- జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచన
- 27.5 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని వెల్లడి
- చదువు, క్రీడల వైపు పిల్లలను ప్రోత్సహించాలని పిలుపు

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై ఉన్నతస్థాయి పర్యవేక్షణ, నిఘా కమిటీ సమావేశం హైదరాబాద్‌లో జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో చట్టం అమలు, నమోదైన కేసులు, దర్యాప్తు, విచారణ, కేసుల పరిష్కారం, బాధితులకు అందుతున్న సహాయం, పునరావాసంపై సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ స్థాయిలో సమావేశం జరగడం ఇదే తొలిసారి.

ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. అణగారిన వర్గాలపై అణిచివేతను అధిగమించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని మిగతా 2లో..



# ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతే: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పిలుపునిచ్చారు.
గడిచిన ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీలపై నమోదైన అట్రాసిటీ కేసులు క్రమంగా తగ్గినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. అయితే కొన్ని జిల్లాల్లోని 73 గ్రామాల్లో అధిక సంఖ్యలో కేసులు నమోదవుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలపై పోలీసు విభాగం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు.
జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. అట్రాసిటీ ఘటనల్లో బాధితులకు సకాలంలో నష్టపరిహారం, సహాయం, పునరావాసం అందించాలని సూచించారు. బాధితులను ఆదుకునే విషయంలో బడ్జెట్ పరిమితులతో సంబంధం లేకుండా నష్టపరిహారాన్ని గ్రీన్ ఛానెల్‌లో విడుదల చేయాలని ఆదేశించారు.
షాబాద్ హత్యల కేసు, తుక్కుగూడలో నర్సుపై హత్యాచారం కేసులను రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయా ఘటనల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
చట్టంపై అవగాహన కార్యక్రమాలు, కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టులు, మొబైల్ కోర్టుల పనితీరుపైనా సమావేశంలో సమీక్షించారు. నమోదైన కేసుల దర్యాప్తు, విచారణ, పరిష్కారంలో ఎదురవుతున్న సమస్యలను అధికారులు వివరించారు.
అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం తెలిపారు. జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. ఎస్సీ జనాభా దాదాపు 16 శాతం ఉంటే ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో 31 శాతం మంది ఎస్సీలు లబ్ధిదారులుగా ఉన్నారని, ఎస్టీ జనాభా 10 శాతం ఉంటే 17 శాతం ఇళ్లను వారికి మంజూరు చేసినట్లు వివరించారు.
రాష్ట్రంలో 27.5 లక్షల మంది విద్యార్థులకు నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. 3.48 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా దళిత, గిరిజన వర్గాలకు ప్రయోజనం కలుగుతోందని చెప్పారు.
సంక్షేమ పథకాలతోపాటు విద్య ద్వారానే అట్టడుగు వర్గాల జీవితాల్లో శాశ్వత మార్పు వస్తుందని రేవంత్‌రెడ్డి అన్నారు. పిల్లలను చదువు, క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.
సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం, కడియం కావ్య, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తెలంగాణను ముంచింది బీఆర్ఎస్సే

మొదటిపేజీ తరువాయి

దృష్టిలో పెట్టుకుని కర్ణాటక ప్రభుత్వంతో నీటి అంశంపై చర్చిస్తున్నామని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ కూడా రాశామని తెలిపారు.
జూరాల వద్ద బీఆర్ఎస్ చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని మంత్రి వాకిటి శ్రీహరి విమర్శించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీరు, తాగునీటి అవసరాలకు కావాల్సిన నీటి పరిమాణంపై అవగాహన లేకుండా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని అన్నారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశం ఆ పార్టీకి లేదని ఆరోపించారు.
నీటి కేటాయింపుల విషయంలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వాకిటి శ్రీహరి ప్రస్తావించారు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు సరిపోతాయని నాడు చెప్పింది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. నీటి విషయంలో రాష్ట్రానికి నష్టం కలిగించింది గత ప్రభుత్వమేనని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని విమర్శించారు.
బీఆర్ఎస్ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. రైతుల కోసం అవసరమైతే కర్ణాటక ప్రభుత్వాన్ని సంప్రదించి నీటిని కోరడంలో తప్పేముందని ప్రశ్నించారు. నీటి సమస్య పరిష్కారం కోసం ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు.
నీటి సమస్యపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, త్వరలో నీటిని తీసుకురాబోతున్నామని బీఆర్ఎస్ నేతలకు కూడా తెలుసని జూపల్లి అన్నారు. అందుకే జూరాల వద్ద ఆ పార్టీ నేతలు హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. రైతులను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.
పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని జూపల్లి అన్నారు. అబద్ధాలను ప్రజలు నమ్ముతారని ఆ పార్టీ భ్రమపడుతోందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జూరాల ప్రాజెక్టులో పూడిక ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో వాస్తవంగా ఎంత నీరు అందుబాటులో ఉందో అంచనా వేసే పరిస్థితి లేకపోవడానికి గత పాలనలో తీసుకున్న చర్యలే కారణమని ఆరోపించారు.
ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యతపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని జూపల్లి కోరారు. రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పరిష్కార మార్గాలు సూచించాలే తప్ప, ప్రస్తుత పరిస్థితిని రాజకీయంగా ఉపయోగించుకోవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు.

# చిన్నారుల మృతికి బాధ్యత ప్రభుత్వానిదే

మొదటిపేజీ తరువాయి

నిపుణులతో తనిఖీ చేయించాలని కేటీఆర్ సూచించారు. విద్యుత్ వ్యవస్థ, అగ్నిమాపక భద్రత, ఇతర మౌలిక వసతులను పరిశీలించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు.
ప్రమాదంలో పిల్లలను కోల్పోయిన కుటుంబాలు తీవ్ర విషాదంలో ఉన్నాయని కేటీఆర్ అన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాయపడిన చిన్నారులకు మెరుగైన చికిత్స అందించడంతోపాటు వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కోరారు.

# క్యాన్సర్ మందుల పేరుతో దోపిడీ చేస్తారా?



**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
క్యాన్సర్ మందుల అధిక ధరలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రిటైలర్లకు కేవలం రూ.2,700కే సరఫరా అవుతున్న ఓ క్యాన్సర్ ఔషధంపై రూ.27 వేల గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) ముద్రించడంపై ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ఇలాంటి ధరల నిర్ణయాన్ని అరాచకంగా అభివర్ణిస్తూ.. రోగులపై పట్టపగలే దోపిడీ జరుగుతున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించింది.
ఔషధాల ధరలపై కఠిన నియంత్రణలు తీసుకురావాలని, జనరిక్ మందులను సూచించని వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన రెండు వేర్వేరు పిటిషన్లను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది.
విచారణ సందర్భంగా క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే కొన్ని మందుల ఎంఆర్‌పీ, రిటైలర్లకు సరఫరా చేసే ధర కంటే పదిరెట్లు అధికంగా ఉంటోందని ధర్మాసనం పేర్కొంది. ఇది అరాచకమని, దీన్ని దోపిడీ అనకపోతే మరేమని ప్రశ్నించింది.
క్యాన్సర్ చికిత్స కోసం ప్రజలు తమ ఇళ్లు, నగలను విక్రయించాల్సిన పరిస్థితులు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. చికిత్స కోసం ఆధారపడే రోగులను ఇలా ఎలా మోసం చేస్తారని ప్రశ్నించింది.
ఔషధాల ధరల నిర్ణయమే ఈ వ్యవహారంలో ప్రధాన సమస్యగా ధర్మాసనం పేర్కొంది. రిటైలర్లకు సరఫరా ధరకు, మందులపై ముద్రించే ఎంఆర్‌పీకి మధ్య ఇంత భారీ వ్యత్యాసం ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసింది. ధరల నియంత్రణకు బాధ్యత వహించే అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంపైనా ధర్మాసనం ప్రశ్నలు లేవనెత్తింది. ఔషధ ధరల నియంత్రణ, జనరిక్ మందుల వినియోగానికి సంబంధించిన పిటిషన్లపై విచారణను కొనసాగించిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

# హైదరాబాద్ ను ముంచెత్తిన వాన

మొదటిపేజీ తరువాయి

నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
వర్షం కారణంగా షేక్‌పేట ఫ్లైఓవర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో రహదారులపై రద్దీ పెరిగింది. భారీ వర్షం కురుస్తున్న సమయంలో అనవసర ప్రయాణాలను రద్దు చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు సూచించారు.
వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో మంగళ, బుధవారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం ఎనిమిది జిల్లాలకు అతి భారీ వర్షం, 20 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు వెల్లడించింది. పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ తదితర జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతానికి అతి భారీ వర్ష సూచన ఇచ్చింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.
హైదరాబాద్‌లో వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ కమిషనర్లు, హైడ్రా, పోలీసు కమిషనర్లను అప్రమత్తం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రోడ్లు, జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నాలాలు, డ్రైనేజీల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు.



అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు సహాయక బృందాలను సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.

# రైతులంటే ఎందుకింత నిర్లక్ష్యం?..

మొదటిపేజీ తరువాయి

ఆయన మాట్లాడారు.
కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఎక్కడా లేని విధంగా యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిర్మించామని హరీశ్‌రావు చెప్పారు. ప్లాంట్‌కు జీ10, జీ11 నాణ్యత కలిగిన బొగ్గు అవసరమని, అయితే జీ13, జీ14 నాణ్యత కలిగిన బొగ్గును వినియోగిస్తున్నారని ఆరోపించారు. బొగ్గు వినియోగంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని విమర్శించారు.
కొత్తగూడెం విద్యుత్ కేంద్రంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని హరీశ్‌రావు అన్నారు. భద్రాద్రి విద్యుత్ కేంద్రంలో 540 మెగావాట్ల ఉత్పత్తి ఆగిపోయిందని తెలిపారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గతంలో చెప్పిన నేపథ్యంలో ప్రస్తుతం బొగ్గు కొరత ఎందుకు ఏర్పడిందని ప్రశ్నించారు.
బొగ్గు నిల్వల పరిస్థితిని తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. విద్యుత్ కేంద్రాల్లో వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు ప్రజాప్రతినిధులను అనుమతించాలని అన్నారు.
రాష్ట్ర విభజన సమయంలో ఎన్టీపీసీ ద్వారా తెలంగాణకు 1,600 మెగావాట్ల విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చారని హరీశ్‌రావు తెలిపారు. తొలివిడతగా 800 మెగావాట్ల ఎన్టీపీసీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా గత ప్రభుత్వం చర్యలు తీసుకుని విద్యుత్ పొందిందని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై ఎందుకు ఆసక్తి చూపడం లేదని ప్రశ్నించారు.
సింగరేణిలో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను వినియోగించకుండా రాజస్థాన్ ప్రభుత్వంతో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ఎందుకు కుదుర్చుకున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాజస్థాన్‌కు విద్యుత్ ఇవ్వాల్సిన అవసరం ఏముందని నిలదీశారు.
రైతులకు విద్యుత్ సరఫరా విషయంలోనూ ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో



అందించిన విద్యుత్ ఉత్పత్తిలో మూడో వంతు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. రైతులకు 7 నుంచి 8 గంటల విద్యుత్ కూడా అందడం లేదని ఆరోపించారు. థర్మల్ పవర్ స్టేషన్లలో కనీసం 45 రోజుల బొగ్గు నిల్వలు ఉండాలని హరీశ్‌రావు అన్నారు. విద్యుత్ కొరత, బొగ్గు నిల్వల సమస్యలపై ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
శ్రీశైలం నీటిని కుప్పం ప్రాంతానికి తరలిస్తున్నారంటూ ఏపీ ప్రభుత్వంపైనా హరీశ్‌రావు విమర్శలు చేశారు. శ్రీశైలం నుంచి సుమారు 700 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు కృష్ణా జలాలను తరలిస్తున్నారని ఆరోపించారు. బేసిన్‌కు సంబంధం లేని ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారని వ్యాఖ్యానించారు.
తెలంగాణలోని ప్రాజెక్టులకు నీటిని తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. వాతావరణ పరిస్థితులకు సంబంధించి ఎల్‌నినోను కారణంగా చూపుతున్నారని విమర్శించారు. ఏపీలో రైతులు ఆనందంగా ఉంటే తెలంగాణలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.
ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపైనా హరీశ్‌రావు స్పందించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రి సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టాలు ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ఒత్తిడి తెచ్చిన తర్వాతే రాష్ట్ర మంత్రులు కర్ణాటకకు వెళ్లి నీటి అంశంపై చర్చిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# రేవంత్‌కు ఒక న్యాయం.. మహేష్ గౌడ్‌కు ఇంకో న్యాయమా?

మొదటిపేజీ తరువాయి

ప్రకటించినా... చెల్లదని కూడా తేల్చి చెప్పేశారు. పార్టీలోని రేవంత్ వ్యతిరేక వర్గానికి ఆ స్టేట్‌మెంట్ బలం ఇచ్చినట్టు అయింది. సీన్ అక్కడ కట్ చేస్తే... తాజాగా మహేష్‌గౌడ్ నోటి నుంచే అదే తరహా మాటలు రావడం పార్టీలో కొత్త చర్చకు దారితీసింది..
పిసిసి చీఫ్‌గా ఆయన బాధ్యతలు తీసుకుని రెండేళ్లు పూర్తయిన సందర్భంగా... మీడియాతో చిట్ చాట్ చేశారు మహేష్. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా నుంచి పోటీ చేస్తానని ఆ సందర్భంగా చెప్పారాయన. ఏ నియోజకవర్గం అన్నది తర్వాత చెబుతానన్నారు. సరే... ఆయనేదో క్యాజువల్‌గా అన్నారు, ప్రత్యేకించి ఫలానా నియోజకవర్గం అని కూడా చెప్పలేదు కాబట్టి...ఇప్పుడే అంత సీరియస్‌గా తీసుకుని చర్చ పెట్టాల్సిన అవసరం లేదని అనుకున్నారట పార్టీ లీడర్స్ అంతా. కానీ...పీసీసీ చీఫ్ ప్రకటన ఉమ్మడి నిజామాబాద్ కాంగ్రెస్‌లో అలజడి రేపింది. ఎందుకంటే... సొంత జిల్లా అయినా.... నిజామాబాద్‌లో మహేష్‌గౌడ్‌కు సొంత నియోజకవర్గం అంటూ ఏదీ లేదు. పైగా ప్రస్తుతం అన్ని నియోజకవర్గాలకు ఎమ్మెల్యేలో, లేదా పార్టీ ఇన్చార్జ్‌లో ఉన్నారు. ఎక్కడా ఖాళీ లేకపోవడంతో... పీసీసీ అధ్యక్షుడు వచ్చి ఎవరి సీటుకు ఎర్త్ పెడతారోనన్న టెన్షన్ జిల్లా నాయకుల్లో మొదలైంది. ఆ టెన్షన్‌లో నుంచే సరికొత్త డిస్కషన్ కూడా బయటికి వచ్చింది. మొన్న... పరకాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేని తిరిగి గెలిపించమంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తే...రచ్చ చేసిన పీసీసీ చీఫ్... ఇప్పుడు తనకు తానుగా నేను పోటీ చేస్తానని ఎలా ప్రకటిస్తారంటూ లాజిక్ తీశారు జిల్లా లీడర్స్. ఇక పార్టీలోని రేవంత్ టీమ్ కూడా దీని గురించి అక్కడక్కడా చర్చ పెడుతున్నట్టు తెలుస్తోంది. ఐతే.... వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన మహేష్‌గౌడ్‌కు ఎప్పటి నుంచో ఉంది. ఆర్మూర్ నుంచి బరిలో దిగుతారన్న ప్రస్తావన కూడా వచ్చింది. ఇదే సమయంలో ఆయన తన మనసులోని మాట బయటపెట్టడం, అందుకు జిల్లాలో రియాక్షన్స్ తేడాగా ఉండటంతో.... హస్తంలో గరంగరం చర్చలు నడుస్తున్నాయి.



# వందేమాతరం పూర్తిగా పాడలేదని చర్యలు తీసుకోవద్దు

- **పాడటం.. పాడకపోవడం వ్యక్తిగత నిర్ణయం**
- **సుప్రీంకోర్టు స్పష్టీకరణ**
- **ఆరు చరణాల మార్గదర్శకాలపై కేంద్రానికి నోటీసులు**
- **టి.ఎం.కృష్ణ పిటిషన్‌పై విచారణ**
- **వందేమాతరం చట్ట సవరణను సవాల్ చేసిన సంగీత విద్వాంసుడు**
- **1986 నాటి తీర్పును ప్రస్తావించిన సుప్రీంకోర్టు**
- **కేంద్రం నుంచి రెండు వారాల్లో సమాధానం కోరిన ధర్మాసనం**
- **జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన రక్షణపై విచారణ**
- **తదుపరి విచారణకు కేసు వాయిదా**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
వందేమాతరం ఎన్నిచరణాలు పాడాలన్నది పౌరుల వ్యక్తిగత నిర్ణయమని సుప్రీంకోర్టు పేర్కొంది. పూర్తి వందేమాతరం పాడని వ్యక్తిపై కేవలం ఆ కారణంతో క్రిమినల్ చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసింది. ఆరు చరణాల వందేమాతరం ఆలాపనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, చట్ట సవరణపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.
ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు టి.ఎం.కృష్ణ ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని మొత్తం ఆరు చరణాలను పాడాలన్న కేంద్ర మార్గదర్శకాలను ఆయన సవాల్ చేశారు. పాటలోని చివరి చరణాల్లో మతపరమైన అంశాలు ఉన్నందున వాటిని తప్పనిసరిగా ఆలపించాలనే నిబంధన వ్యక్తి



గత స్వేచ్ఛ, లౌకిక విలువలకు సంబంధించిన ప్రశ్నలను లేవనెత్తుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు.
ఈ ఏడాది జనవరి 28న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాల్లో అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలని పేర్కొంది. జాతీయ గీతంతో కలిసి వందేమాతరం ఆలపించినప్పుడు ముందుగా పూర్తి జాతీయ గీతాన్ని పాడాలని, ఆ తర్వాత జనగణమన ఆలపించాలని మార్గదర్శకాల్లో సూచించింది. కేసు విచారణ సందర్భంగా మతపరమైన లేదా మనస్సాక్షికి సంబంధించిన కారణాలతో వందేమాతరం పాడేందుకు నిరాకరించే వ్యక్తులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం ప్రశ్నార్థకమని సుప్రీంకోర్టు పేర్కొంది. 1986లో జాతీయ గీతం విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన బిజోయ్ ఇమ్మాన్యుయేల్ తీర్పులోని సూత్రాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.
వందేమాతరం ఆలాపనను నిరోధించడం లేదా అడ్డుకోవడంపై 2026లో తీసుకొచ్చిన చట్ట సవరణలో నిబంధనలు చేర్చిన నేపథ్యంలో, వాటి పరిధి, అమలుపైనా సుప్రీంకోర్టు పరిశీలన కొనసాగుతోంది.
కేంద్రం జారీ చేసిన మార్గదర్శకాలు, చట్ట సవరణపై రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం కోరింది. పిటిషన్‌పై తదుపరి విచారణను కోర్టు వాయిదా వేసింది.

# కూలీల శ్రమకు విలువేది?

- **ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం ప్రశ్న**
- **తక్కువ వేతనాలతో కార్మికుల దుర్భర పరిస్థితి**
- **శారీరక శ్రమ చేసే వారికి ప్రశాంతమైన నిద్ర అవసరం**
- **పాశ్చాత్య దేశాల్లో శారీరక శ్రమకు తగిన గౌరవం, వేతనం**
- **కార్మికుల విషయంలో సమాజం మరింత శ్రద్ధ చూపాలి-**
- **కూలీపై దాడి కేసులో నిందితుడి శిక్ష తగ్గింపు**
- **ఐదేళ్ల జైలు శిక్షను మూడేళ్లకు కుదించిన హైకోర్టు**
- **2002లో చాందినీ చౌక్‌లో ఘటన**
- **నిద్రకు భంగం కలిగించవద్దన్నందుకు కూలీపై దాడి**
- **పాత కక్షలు లేవని గుర్తించిన న్యాయస్థానం**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**
దేశంలోని కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం లభించడం లేదని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. శారీరక శ్రమ చేసే కార్మికులకు తక్కువ వేతనాలు లభిస్తున్నాయని, వారి సంక్షేమంపై తగిన శ్రద్ధ లేదని పేర్కొంది. రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోవడం కార్మికులకు ఎంతో అవసరమని, మరుసటి రోజు కఠినమైన పనులకు వారు సిద్ధం కావాల్సి ఉంటుందని తెలిపింది.
కూలీపై దాడి కేసులో నిందితుడు దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. శారీరక శ్రమకు పాశ్చాత్య దేశాల్లో తగిన వేతనం, గౌరవం లభిస్తాయని పేర్కొన్న న్యాయస్థానం.. ఈ విషయంలో భారతీయ సమాజం విఫలం కావడం దయనీయమని వ్యాఖ్యానించింది.
2002లో ఢిల్లీలోని చాందినీ చౌక్ మార్కెట్‌లో రాజిందర్ కుమార్ అనే కార్మికుడు తాను పనిచేస్తున్న దుకాణం ఆవరణలో నిద్రపోతున్నారు. అదే సమయంలో వీర్‌పాల్ అనే వ్యక్తి మరికొందరితో కలిసి అక్కడ గొడవ సృష్టించడంతో రాజిందర్ నిద్రకు భంగం కలిగింది. దీంతో అక్కడ గొడవ చేయవద్దని వారిని ఆయన వారించారు.దీనిపై ఆగ్రహించిన వీర్‌పాల్ పదునైన ఆయుధంతో రాజిందర్‌పై దాడి చేశాడు. ఘటనపై అతడిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన ట్రయల్ కోర్టు నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించింది.ట్రయల్ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ వీర్‌పాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. కేసును విచారించిన ఉన్నత న్యాయస్థానం.. రాజిందర్, నిందితుడి మధ్య గతంలో ఎలాంటి కక్షలు లేవని గుర్తించింది. ఈ నేపథ్యంలో ట్రయల్ కోర్టు విధించిన ఐదేళ్ల శిక్షను మూడేళ్లకు తగ్గించింది.
ఈ సందర్భంగా కార్మికుల పరిస్థితిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కఠినమైన శారీరక శ్రమ చేసే వారు మరుసటి రోజు పనులకు సిద్ధం కావాలంటే రాత్రిపూట ప్రశాంతమైన నిద్ర ఎంతో అవసరమని పేర్కొంది. దేశంలోని కార్మికులకు తక్కువ వేతనాలు లభిస్తున్నాయని, వారి శ్రమకు తగిన విలువ, గౌరవం ఇవ్వడంలో సమాజం విఫలమైందని వ్యాఖ్యానించింది.



## పిఎం శ్రీ విద్యార్థుల చందంపేట కోట క్షేత్ర పర్యటన..

**చేగుంట ( ప్రజా స్వరం ) సెప్టెంబర్ 22**

చేగుంట మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థులను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్ ఏడవ తరగతి సాంఘిక శాస్త్రంలోని రాజుల కట్టడాల పాఠం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్ ఆధ్వ ర్యంలో చిన్న శంకరంపేట్ మండలం లోని చందంపేట గ్రామంలో ఉన్నటువం టి కోటను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయిని ప్రవీణ్ మాట్లాడుతూ చందంపేట గ్రామా నికి గొప్ప చరిత్ర ఉందని, చందమ్మ అనే మహిళ ఈ గ్రామానికి నిర్మించిందని, ఈ కోట కూడా చరిత్రలో గొప్ప స్థానం ఉందని, ఒకప్పుడు ఈ గ్రామంలో ము త్యాలకు ప్రసిద్ధి చెందిందని, అందుకే చాలామంది ముత్యాల చందంపేట అని పిలుస్తారని వారన్నారు. ఈ క్షేత్రస్థాయి పర్యటన వలన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు రాధ, సిఆర్పి పులి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ ఉపసర్పంచ్ నర్సింలు, వి ద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో డీజేలకు అనుమతి లేదు – సీఐ అంజిరెడ్డి

**ప్రజాస్వరం,మేడ్చల్**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవాలని సీఐ అంజిరెడ్డి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిమజ్జనాల సందర్భంగా 65 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 11 రోజుల్లో నిమజ్జన కా ర్యక్రమాలు పూర్తయ్యేలా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతి రోజు రాత్రి 11 గంటలలోపు ని మజ్జనం పూర్తయ్యేలా నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీఐ సూచించారు.



## మయోర ఇండియా పరిశ్రమలో తొలి వేతన ఒప్పందం

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లిలోని మయోర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 15 ఏళ్ల కంపెనీ చరిత్రలో తొలిసారిగా వేతన ఒప్పందం కుదిరింది. BRTU యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు రూ.10,800 వరకు వేతన పెంపు సా ధించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యామ్ సుందర్ రెడ్డి సమక్షంలో యాజమా న్యం, కార్మిక సంఘం ప్రతినిధుల మధ్య ఒప్పందం జరిగింది. యూనియన్ అధ్య క్షులు, మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం సాధ్యమైందని తెలిపారు. యాజమాన్యం, కార్మిక శాఖ అధికారులకు యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



## కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- **బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు**

**ప్రజా స్వరం గోదావరిఖని**

సిద్దిపేట గర్భిణీ మహిళలకు సేవ చేయడం తల్లికి సేవ చేయడమేనని ఎన్ఎస్ యు ఐ సోషల్ మీడియా జిల్లా చైర్‌పర్సన్ మామిడాల స్రవంతి అన్నారు. సిద్దిపేట పట్ట ణంలోని 6వ వార్డులో అంగన్‌వాడి ఆధ్వర్యంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతం కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడాల స్రవంతి మా ట్లాడుతూ మహిళలకు సేవ చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. గర్భిణులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి శరదతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



# ‘శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు’

- **పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనకు మెదక్ బీజేపీ మద్దతు....**

**మెదక్ సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం)**




పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం చేసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మెదక్ రాందాస్ చౌరస్తా వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు చేపట్టిన నిరసన కు మెదక్ బీజేపీ నాయకులు పూర్తి మద్దతు పలికారు. ‘శక్తి వద్దు.. పాలిటెక్నిక్ ముద్దు’ అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులకు మద్దతు గా ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో 97 ను ఉపసంహరించుకుని పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, విద్యార్థు లపై ప్రభావం చూపే నిర్ణయాలను పునఃపరిశీ లించాలని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బి జె వై ఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, బీజేపీ పట్టణ అధ్య క్షుడు నాయిని ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుల వద్ద అన్నదానం.... భారీగా పాల్గొన్న భక్తులు

**తూప్రాన్ సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం )**

మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో మంగళ వారం రోజు అంబేద్కర్ సంఘం మరియు శ్రీ సూర్య చంద్ర అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రుల సంద ర్భంగా మహా అన్నదానం ఏర్పాటు చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు కార్యక్రమం కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు హాజరై తీర్థ ప్రసాదలు స్వీకరించి వినాయకుడి ఆశీస్సులు పొందరు కాంగ్రెస్ నాయకులు ఆంక్ష రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ లు పార్టీ నాయకులు పాల్గొన్నారు బి ఆర్ ఎస్ మున్సిప ల్ చైర్మన్ బొంది రజని రవీందర్ గౌడ్ మాజీ శివ్వం పేట్ ఎంపీపీ హరికృష్ణ మున్సిపల్ కౌ న్సిలర్ లు నాయకులు స్థానిక డిఎస్పీ నరేందర్ గౌడ్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పా ల్గొన్నారు





## విఘ్నేశ్వరుని పూజలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్....

**మెదక్ సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం).**

మెదక్ పట్టణంలోని నవాబ్‌పేట్ లో శ్రీ బాల బాలల గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్ర సాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తు లకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మండలి నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్య లో పాల్గొ న్నారు.





# శ్రీ సూర్య గణేష్ మండలిలో ఘనంగా ప్రత్యేక పూజలు...

మెదక్ సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం)


పట్టణంలోని ఆరో వార్డులో శ్రీ సూర్య గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణనాథుడి కి అభిషేకం, ప్రత్యేక అలంకరణ అనంతరం 9 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు, డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ ఇన్‌స్పెక్టర్ డి.మహేష్ ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడి ని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించిన మండలి సభ్యులను పలువురు అభినందించారు.











# త్వరలో సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధం....

- జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలు.. 30 వేల మంది విద్యార్థుల అల్పాహారం...
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్...

మెదక్ సెప్టెంబర్ 22 (ప్రజా స్వరం)







ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాలకు అల్పాహారం అందించే సెంట్రాలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెంట్రలైడు కిచెన్ ను పరిశీలించారు. కిచన్ సామాగ్రి, కిచెన్ యంత్రాలను పరిశీలించారు. కిచన్ యంత్రాల సామాగ్రి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ త్వరలో గౌరవ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా సెంట్రలైజ్ కిచెన్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయిందన్నారు. ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వర్తిస్తుందని, దీని ద్వారా పాఠశాలలో నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికమైన అల్పహారం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 395 పాఠశాలలోని,30 వేల మంది విద్యార్థులకు వర్తిస్తుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని, త ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ వో రాజు, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,మెదక్ కిచెన్ ప్లాంట్ మేనేజర్ పునీత్ త్రిపాఠి, హెచ్ కె ఎం ట్రస్ట్ ఆర్గనైజర్ వీర, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్ నవీన్, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం బ్రేక్ ఫాస్ట్ ఇన్చార్జ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.












EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999